# అందని శిఖరాలు

## అభా చంద్

ఇంపాలా పోర్టికోలో ఆగింది. నౌకరు డోరుతీసి నుంచొన్నాడు. కారు దిగాను. డ్రైవర్ బ్రీఫ్‌కేసు తీసుకొని నా వెంట వచ్చాడు.

నేను హాల్లోకి రాగానే అప్పటి వరకు కబుర్లు చెప్పుకుంటున్న బంధువులు ఒక్క సారిగా ఆపేశారు. ఎవర్నీ పలకరించ కుండా మేడమీది నా గదిలోకి వెళ్లాను. మాటు విప్పే ఓపిక లేక అలాగే సోఫాలో ఒరిగాను.

కొంచెం ఉక్కగా ఉంది. ఎయిర్ కండిషనర్ అప్పుడే ఆన్ చేశాడేమో కూల్ కాలేదు.

ఎందుకనో బద్ధకంగా, నీరసంగా ఉంది. కాస్సేపు అలాగే ఉండిపోయాను. బట్లరు ఆపిల్ జ్యూస్ తెచ్చాడు.

నేను మెల్లిగా లేచి జ్యూస్ త్రాగి స్నానం చేశాను. అలసట తీరినట్లనిపించింది.

నైటు డ్రస్ వేసుకొని బాల్కనీ పైకి వెళ్ళాను. చల్లగాలి మనసు సేద దీర్చింది. వెన్నెల పరిమళం శరీరానికి మత్తు కల్గించింది.

సాయంకాలాలు బాల్కనీ మీద కుర్చీలో కూర్చొని మారిపోయే ప్రకృతి అందాలు చూడటం నాకిష్టం. అప్పుడు నాలో ఏవేవో భావాలు రేకెత్తేవి. నాలో ఉన్న కవితావేశానికి రూపకల్పన జరిగేది.

కాని యీ రోజు మనసు దేనిమీదా నిలకడగా నిలవటంలేదు. నాలో భావ సంఘర్షణ బయలుదేరింది.

నౌకరు లైటువేసి వెళ్ళాడు.

సాయంత్రపు సంఘటన మరీ, మరీ గుర్తుకు వస్తోంది. అది మామూలు సంఘటనే. కాని దాని ప్రభావం నామీద బలీయంగా పడింది.

అయిదు గంటలకు యింటికి వస్తున్నాను. ట్రాఫిక్ జామ్ అవటంవల్ల మధ్యలో కారు కాస్సేపు ఆగింది. ఆ సమయంలో నా ప్రక్కనుంచి ఓ జంట వెళ్ళింది. పల్లెటూరి వాళ్లలాగ ఉన్నారు. అతడు చారల చొక్కా వేసుకొని పంచె కట్టుకున్నాడు. మొహాన బొట్టు ఉన్నది. నల్లగా, బక్కగా ఉన్నాడు. ఆ అమ్మాయి చవకరకం టెర్లిన్ చీర కట్టుకుంది. తల నిండా పూలు పెట్టుకుంది. చామన ఛాయ. ముఖంలో ఆకర్షణ ఉంది. అతను ఆమె చెవిలో ఏదో చెబుతున్నాడు. ఆ అమ్మాయి వినగబడి నవ్వుతోంది మిగతా ప్రపంచం అంతా మరిచివాళ్ళ లోకంలో వాళ్ళున్నారు.

ఆ క్షణంలో వాళ్ళకన్న అదృష్టవంతులు లేరనిపించింది నాకు. తరువాత వాళ్ళకు ఎన్నో బాధలు, యిబ్బందులు ఉండవచ్చు. కాని ఓ క్షణం అయినా వాళ్ళు హాయిగా నవ్వగల్గుతున్నారు.

నేను మనసారా నవ్వి ఎన్ని రోజులయిందో! డబ్బు అన్ని ఆనందాలకి మూలం అయితే, నేనెందుకు హాయిగా ఉండలేక పోతున్నాను.

వాళ్ళ సంవత్సరపు సంపాదన నేను ఒక్కరోజు చేసే ఖర్చు అంత ఉండదు. అయినా వాళ్ళు సుఖంగానే ఉండ గల్గుతున్నారు.

ఎందుకు నాకీ అశాంతి, అసంతృప్తి!

జీవితంలో మానవుడు కోరుకునేవన్నీ సాధించాను, సంపాదించాను.

లక్షలు ఆదాయం వచ్చే మైకా గనులున్నాయి. ఎక్స్‌పోర్టు, యింపోర్టు బిజినెస్ ఉంది.

ఎన్నో కంపెనీలలో డైరెక్టర్‌నయ్యాను. వందల ఎకరాల భూములున్నాయి.

షుగర్, సిమెంటు ఫాక్టరీలున్నాయి, ఎస్టేట్లు, మేడలు ఉన్నాయి. ప్రజలలో పేరుంది. మంత్రివర్గంతో పలుకుబడి ఉంది. కొన్ని వేలమంది జీవితాలను శాసించే అధికారం ఉంది. యింకా ఏం కావాలి?

* * *

టైము పదకొండు అయింది. అంతా నిశ్శబ్దంగా ఉంది. పక్కమీద పడుకున్నాను. నిద్ర రావటంలేదు. నౌకరు వచ్చి లైట్లు ఆఫ్‌చేసి వెళ్ళాడు.

కాస్సేపు అటు యిటూ తిరిగాను. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ నన్ను పరిహసిస్తున్నదానిలా తోచింది.

భాగ్యవంతులు విలాసాల్లో, వినోదాల్లో మునిగిపోయే సమయం యిది. డ్రింక్ చేస్తూనో, పేకాడుతూనో, బ్లూ ఫిల్మ్స్ చూస్తూనో, లేదా స్త్రీ సాహచర్యంలోనో ఆనందిస్తూ ఉంటారు.

కాని అవకాశం ఉండికూడ నేను ఏకాంతంగా యిలా ఆవేదనతో గడపటం ఎంత దురదృష్టం! యీ విలాసాలకి నేను బానిసనైనా బాగుండేది! కొంత సేపైనా యీ లోకాన్ని మరచి పోయేవాడ్ని.

కాని యీ నాటికి సిగరెట్టు కూడ అలవాటు చేసుకోని నేను మిగతా వ్యసనాలకి ఎలా బానిసను కాగలను?

యిరవయ్యేళ్ళనాడు చిన్న యిండస్ట్రీతో ప్రారంభించిన నేను, యీనాడు యింత ఉన్నత స్థితికి రాగల్గాను అంటె అవకాశం, అదృష్టం కలిసి రావటం మాత్రమే కారణంకాదు నాలో ఉన్న పట్టుదల, కృషి, నిరంతర తపన, నిగ్రహ శక్తి అన్నీ కలిసి తోడ్పడ్డాయి.

* *

ట్రంక్‌కాల్ మాట్లాడుతుంటే ప్యూను విజిటింగ్ స్లిప్ తెచ్చాడు. పి. సుమ అని ఉంది. లోపలకు పిలిపించాను.

ఆమె వచ్చింది. నమస్కారం అందుకుంటూనే కూర్చోమని చెప్పాను. నా మిత్రుడు శ్రీనివాస్ యిచ్చిన లెటరు చూపించింది. ఆమె సర్టిఫికెట్స్ చూశాను. బి. ఏ. పాసయింది. బ్రైట్, షార్టు హాండ్ టైప్ రైటింగ్ వచ్చు.

అప్లికేషన్ రాసియిమ్మని తెల్లకాగితం యిచ్చాను.

ఆమె దస్తూరి చూడటం ఒక ఉద్దేశ్య

మైనా ఆమెను పరిశీలనగా గమనించి వచ్చనే అభిప్రాయం కూడా ఉంది.

ఆమె తల వంచుకు రాస్తోంది. మనిషి నిరాడంబరంగా ఉంది. యిరవై సంవత్సరాలుండవచ్చు. సహజమైన అందం తప్ప అలంకరణ ఏమిలేదు. తెలివి గలది అనిపించింది.

అంతవరకు ఆమెను చదువగల్గాను. అప్లికేషన్ పూర్తి చేసింది.

నేను ఫోనులో ఏదో మాట్లాడుతూ ఆమెను కాస్సేపు అలాగే కూర్చోపెట్టాను. అమె సహనాన్ని కూడా పరిక్షించాలని నా అభిప్రాయం. ఆమె అలాగే కూర్చుంది. ఆమెలో ఏం జరుగుతుందో అన్నభయం తప్పితే విసుగు, కోపం ప్రస్ఫుటం కాలేదు.

చివరకు అన్నాను.

'చూడు మిస్ సుమా! నీ క్వాలిఫికేషన్స్, ఎక్స్పీరియన్స్ అంతా బాగానే ఉంది. కాని ప్రస్తుతం నీకు తగిన ఉద్యోగం ఖాళీగా లేదు. కొన్నాళ్ళయిన తర్వాత అయితే ఏదైనా చూదాం!'

ఆమెలో తత్తరపాటు కన్పించింది. ముఖం పాలిపోయింది.

'సార్! ఉద్యోగం దొరుకుతుందని ఎంతో ఆశతో వచ్చాను. యీ ఉద్యోగం దొరక్కపోతే మేము పస్తులుండాల్సిందే సార్! అంతకన్న నే నేమి చెప్పలేను' అంటూ జాలిగా చూసింది.

'నీకంతగా కావాలంటే బొంబాయిలో స్టెనోపోస్ట్ ఖాళీగాఉంది. నీకు అభ్యంతరం లేకపోతే అక్కడ జాయినవవచ్చును'. దృఢ స్వరంతో అన్నాను.

'లేదు సార్! మా అమ్మా నాన్న, యిద్దరు తమ్ముళ్ళు యిక్కడే ఉన్నారు. బొంబాయిలో ఉద్యోగం అయితే ఏమి ప్రయోజనం ఉండదు సార్. ఎలాగైనా యిక్కడే యిప్పించండి సార్' ప్రాధేయ పూర్వకంగా అడిగింది ఆమె.

నేనేమీ మాట్లాడలేదు. లాభం లేదన్నట్టుగా తల ఊపాను. అయినా ఆమె అక్కణ్ణుంచి కదలలేదు.

'సరే! నీకిక్కడే ఉద్యోగం యిస్తాను. కాని అందులో కొన్ని యిబ్బందులున్నాయి. అది మగవాళ్ళకి ప్రత్యేకించినది' అంటూ ఆగాను.



ఆమెలో చైతన్యం కనిపించింది. ఆస క్తిగా నావంక చూస్తోంది.

'అవసరమైతే రాత్రి ఎనిమిదింటి వరకు ఉండాలి. ఒక్కొసారి యింటికి కూడ వచ్చి పనిచెయ్యాల్సి ఉంటుంది. నాతో పాటు మీటింగ్సుకి రావాలి. యివన్నీ ఆడ పిల్లవు గనుక నీకుగాని, మీ యింట్లో వాళ్లకుగాని అభ్యంతర ముండవచ్చు. అందు కని ఆలోచించుకొని నీ కిష్టమైతే చెప్పు. నా పర్సనల్ అసిస్టెంటుగా వేసుకుంటాను' అని ముగించాను.

ఆమె కాస్సేపు తటపటాయించింది. చివరకు అన్నిటికి అంగీకరించింది. వెంటనే ఉద్యోగంలో జేరమని ఆర్డరు టైపు చేయించి యిచ్చాను ... కొంత ఎడ్వాన్సు తీసుకోమన్నాను. ఆమె వెళ్లిపోయింది.

రాఘవ్ పెళ్లికి లీవు కోరటంవల్ల ఆమెకు యీ ఉద్యోగం యివ్వడానికి వీల యింది. నా పర్సనల్ అసిస్టెంటుగా తీసుకోవడం గబట్టి ఆమెను అన్నివిధాలుగా పరీక్షించాల్సి వచ్చింది. మిగతా ఉద్యోగాల కయితే పదిహేను నిముషాల యింటర్వ్యూ ఉంటుంది అంతే.

అప్పుడే చాలా టైమయింది.

అవసరమైన కాగితాలకింద సంతకాలు పెట్టాను...తరువాత నేను, జనరల్ మేనేజరు ఎయిర్‌పోర్టుకి బయలుదేరాం.

* * *

రెండు రోజుల తర్వాత ఉద్యోగంలో

# అందని తీరాలు

ప్రవేశించింది సుమ. రాఘవ్ లీవ్‌లో వెళ్లే ముందు వర్కు అంతా నేర్పమని చెప్పాను. ఆమె తొందరగానే అంతా నేర్చుకొంది. ఎప్పుడూ విసుక్కోకుండా హుషారుగా పని చేసేది.

నాకు ఎలాంటి యిబ్బంది లేకుండా నేను కోరినట్లుగా చేసేది.

ఆమె వచ్చి నెలరోజులయింది. ఆమెలో చాల మార్పు వచ్చింది. మొదట్లో నిర్లిప్తతగా, నిరాడంబరంగా ఉండేది. కాని తరువాత చలాకీగా పనిచేస్తూ సరదాగా మాట్లాడేది. కొంచెం మోడరన్‌గా ఉండటం నేర్చుకొంది. ఆమె కళ్లలో కొంత కాంతి ప్రవేశించింది.

ఆమెలోని అందం, ఆకర్షణ నన్ను విచలితుణ్ణి చేయసాగాయి. ఎంతోమంది యువతులతో నాకు పరిచయముంది. కొంత మంది యువతులు నాకు దగ్గరకు రావాలని ప్రయత్నించే వాళ్లు.

ఏనాడూ నా మనస్సు నిగ్రహం తప్ప లేదు. కాని అంతవరకు ఎవరిమీద కలగని భావం ఆమెపై కలగసాగింది. నా ఆలోచనలు ఆమెమీదనే కేంద్రీకృతమయ్యేవి.

కాగితాలు యిచ్చేటప్పుడు ఆమె చేతి వేళ్లు తగిలితే నాకు అదోలా అయ్యేది. ఆమె మాత్రం నిర్వికారంగా ఉండేది.

మేమిద్దరం ఎన్నోసార్లు ఏకాంతంగా ఉండేవాళ్లం. నాతో ఏవో చేష్టాలని పిచ్చి ఊహలు కల్గేవి. ఆమె నిర్మలంగా ఉండేది.

ఆవేశంలో ఏం చేస్తానో అన్న భయం నాలో కలగసాగింది. ఆమెకు దూరంగా ఉండాలని బొంబాయి, ఢిల్లీ కాంపులు వేసుకొనేవాణ్ని. కాని ఆమె ఊహలు నన్ను వెంటాడేవి

ఆమె జ్ఞాపకాలు నన్ను నిలవనిచ్చేవి కావు. అందుకని తిరిగి వచ్చేవాణ్ని.

నాలో ఆవేశం కట్టలు తెంచుకున్నా బయటికి ఎంతో నిశ్చలంగా కన్పించేవాణ్ని. నా హోదా, పరువు, అధికారం నన్ను నిశ్చలునిగా చేసేవి.

ఆమె మనస్సు కనిపెట్టాలని రెండు, మూడుసార్లు చనువుగా భుజాలమీద చేతులు వేశాను. ఆమె నవ్వుతూనే నాకు దూరంగా పోయేది.

ఆమెపై నాకంత ఆకర్షణ కలగటానికి కారణం అదేనేమో అన్పించేది. నాకు పరిచయమైన స్త్రీలందరూ నేను వాళ్ళతో మాట్లాడితే చాలు అన్నట్లుగా వ్యవహరించేవారు. కాని సుమ నన్ను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకపోయినా, నామీద ఏ విధమైన ఆసక్తిగాని, అనురాగంగాని ప్రదర్శించలేదు.


రాఘవ్ సెలవు యింకో నెలరోజులు పొడిగించాడు. సుమతోపాటు రెండుమూడు సార్లు కాంపులకి వెళ్లవలసి వచ్చింది. అప్పటినుంచి సుమ కొంచెం చనువుగా మెలిగేది. ఆమెలో ఉన్న నిర్లిప్తత, భయం పోయాయి.

నేనుకూడా సరదాగా నవ్వుతూ మాట్లాడే వాణ్ని. ఆఫీసు విషయాలే గాక ఎన్నో విషయాలు చర్చించుకునేవాళ్లం.

ఆరోజు ఏదోపని ఉండటంవల్ల సుమ యింటిదగ్గర నాతోపాటే ఉండిపోయింది. యిద్దరం కలసి భోంచేశాం. వర్షం జోరుగా కురుస్తోంది. ఉరుములు, మెరుపులతో వాతావరణం తుఫానువచ్చేలా ఉంది.

ఆ వాతావరణంలో అందంగా అలంకరించుకొన్న సుమ ఒంటరిగా ఎదురుగా ఉంటే నా మనస్సు చలించింది. నిగ్రహించుకోలేక పోయాను.

ఆమెను ఒక్కసారి దగ్గరికి లాక్కొని పెదవులు చుంబించాను. యింకా మీదికి






ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.

SULEKHA BOOK DEPOT
(E) ALIGARH.

3 నెలలు ఉచిత బహుమతి



కాశ్మీర్ & బెంగుళూర్ ఆర్ట్ సిల్కు చీరెలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను, రంగులలోను నావద్ద గలవు. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డీలక్సు చీరె రు. 13-50; 2కి రు. 26 3కి రు. 37-50; 4కి రు. 47.
రెండు లేక అంతకుపై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్సిల్ ద్వారా పంపెదము.

Atlas Co., (APT-99)
P. B 1329 Delhi 6


# అందని తీరాలు

లాక్కోసాగాను. అనుకోని యీ పరిస్థితికి సుమ కంగారుపడింది. నెమ్మదిగా విడిపించుకోవటానికి ప్రయత్నించింది.

కాని ఆమెను యింకా బలంగా నాకౌగిల్లో బిగించాను. ఆమెను నాలో కలుపుకోవాలనే తపన. ఏదేదో చేయసాగాను. ఆమె ఎన్నో విధాలుగా నానుండి విడిపోవాలని ప్రయత్నించింది. అంతా వ్యర్థమైంది.

చివరకు నా చెంప మీద బలంగా కొట్టింది. అంతటితో నామైకం వదిలింది. ఆమెను విడిచిపెట్టాను.

నా చెంప తడుముకున్నాను ... కొద్దిగా వాచింది. సుమ బెదురుతూ నావంక చూస్తోంది.

నన్ను చెంపమీద కొట్టే సాహసమా! ఒక యువతికి!

యిది నా వ్యక్తిత్వానికే భంగపాటు. నా గౌరవ మర్యాదలకు తీరని మచ్చ.

నాలో కోపం కట్టలు తెంచుకొంది. చేతికందిన ఫ్లవర్‌వాజు ఆమె పైకెత్తాను. ఆకులా వణికిపోతూ భయ విహ్వలయైన ఆమెను చూసేసరికి ఆపని చెయ్యలేకపోయాను. నేలకేసి గట్టిగా కొట్టాను. పగిలిన గాజు పెంకులు చూసిన తర్వాత నా ఆవేగం చల్లారింది.

సుమ ఒకమూలకి ఒదిగి ఏడుస్తోంది. ఆమె కట్టుకొన్న చీర నలిగి పోయింది. జాకెట్టు చిరిగింది. తను చేసిన అపచారానికి బాధపడుతోంది.

నాకు పరిస్థితి అర్థమైంది. ఉద్రేకంలో ఎలాంటి చర్యకు ఒడిగట్టానో తలచుకుని సిగ్గుపడ్డాను. నా ఆవేశానికి నిందించుకొన్నాను. సుమ నివారించకుండా ఉంటే ఏంజరిగేదో! నిష్కళంకమైన నా జీవితంలో యీ చర్య ఏ ఫలితాలకి దారి తీసేదో!

తన శీలరక్షణకోసం నన్నుకూడ తిరస్కరించింది సుమ. నామీద చెయ్యి చేసుకోడానికూడా వెనుదీయలేదు. వ్యక్తిత్వానికి విలువనిచ్చే నేను అది సహించలేనని తెల్సును. దాని పరిణామాలు విపరీతంగా ఉండవచ్చునని తెల్సు. అయినా ధైర్యంగా విపత్కర పరిస్థితిలోనుంచి యిద్దర్నీ తప్పించింది.

సుమ దగ్గరికి వెళ్ళాను.

'భయపడకు సుమా! నువ్వు మంచి పని చేశావు. అందుకే నువ్వంటే నాకిష్టం. నిన్ను విడువను, ఎప్పటికీ విడువను' అన్నాను. చివరమాటలు నా నోట్లోనే కరిగి పోయాయి.

* * *

ఆనాటి సంఘటన తర్వాత ఆమెను శాశ్వతంగా నాదాన్నిగా చేసుకోవాలనే తపన నాలో బయలుదేరింది. ఆమెకు ఏం లోపం? చదువు, అందం, గుణం, తెలివితేటలు, అన్నీ ఉన్నాయి. డబ్బులేకపోవచ్చు అంతస్తు లేకపోవచ్చు. కులం వేరు కావచ్చు. నాకు కుల మత పట్టింపులులేవు. అయినా ఆమె ఉన్నత కులస్థురాలుగా కన్పించేది.

నాకు మనుష్యులను చదవగలననే ధైర్యం. నమ్మకం ఉన్నాయి. కొద్ది పరిచయంతోనే ఎదుట వ్యక్తి గుణగణాలను, తెలివి తేటలను కనిపెట్టగలననే విశ్వాసం ఉంది. నా అంచనా ఏనాడూ తప్పలేదు. అందుకనే నేను గర్వపడుతుంటాను.

సుమ నాకు తగిన వ్యక్తి అని విశ్వయించుకున్నాను. ఆమెను పెళ్లి చేసుకోబోతున్నానని అతి సన్నిహితులకి మాత్రం చెప్పాను. వాళ్ళు మొదట నమ్మలేదు.

నేను పెళ్లి చేసుకోవాలనుకోవటం వాళ్ళకు ఎంత ఆశ్చర్యం కల్గించిందో, సుమను చేసుకోవాలని నిర్ణయించుకోవటం అంతకన్న ఆశ్చర్యాన్ని కల్గించింది.

ఎన్నో విధాలుగా చెప్పిచూశారు. 'ఎంతోమంది లక్షాధికార్లు పిల్లల్ని యివ్వటానికి సిద్ధంగా ఉండగా ఒక సామాన్య యువతిని చేసుకోవటం అవివేకం' అని ఉద్బోధించారు. జరగకూడనిది జరుగబోతున్నట్టుగా బాధపడ్డారు.

'అదే నా తుదినిర్ణయం' అని చెప్పాను.

'అంత తొందరగా నేను ఏ నిర్ణయానికి రాను. కాని ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ఎట్టి పరిస్థితులలోను వెనుదిరగను' అని. నా సంగతి వాళ్ళకు తెల్సు గనుక ఏమీ అనలేకపోయారు.

సుమకు ఆ విషయం చెప్పాను. ఎంతో పొంగిపోతుందనుకున్నాను. ఆమె పొంగిపోలేదు. కాని కదలే ఆమె కళ్ళల్లో 'అది కలా నిజమా' అనే సందేహం కల్గినట్టు కన్పించింది. ఒక్కక్షణం ఆమె మొహం

మ్లానమయింది. వెతలిన సౌన్ష్రతా తలం
చించుకుంది.

*　　*　　*

పెళ్లి యింకా నెలరోజులుంది. నిరాడంబరంగా జరగాలని నా ఉద్దేశ్యం. కాని స్నేహితులు, బంధువులు అన్నీ ఏర్పాట్లు భారీ ఎత్తున చేస్తున్నారు.

సుమకి నగలు చీరెలు బొంబాయినుంచి ప్రత్యేకంగా తెప్పించాను మా ఆఫీసులన్నీ రెండురోజులు సెలవుదినాలుగా ప్రకటించాను పెళ్లి అయినతర్వాత హనీమూన్‌కి స్విట్జర్లెండు వెళ్లటానికి ఏర్పాట్లు చేయించాము.

సుమకంతా కలగా అనిపించేది. ఏదీ నమ్మలేకపోయేది. ప్రతిదానికి సంకోచిస్తూ ఉండేది.

*　　*　　*

మర్నాడు పెళ్లి. రాత్రి పదింటికి యింటికి వచ్చాను. అందరు కంగారుగా ఉన్నారు సుమ ఉదయం షాపింగ్ కని వెళ్లిందట అంతవరకు రాలేదు. అప్పటి వరకు యిద్దరం కలిసి వస్తామని అనుకుంటున్నారట నేను ఒక్కణ్నే రావటంతో వాళ్లు మరీ బెంబేలు పడ్డారు.

నా రూములోకి వెళ్లాను.తెల్సిన వాళ్లందరకు ఫోనుచేశాను సుమ ఎక్కడికీ వెళ్లలేదు మరి ఏమైనట్టు?

టీపాయ్‌మీద కవరు నాదృష్టి నాకర్షించింది. అది సుమ దస్తూరియే. చించి ఆత్రంగా చదివాను.

'ప్రియమైన . ...

మిమ్మల్ని ఏమని సంబోధించాలో అర్థం కావటంలేదు. మీరు నాకు దైవ స్వరూపులు

నా జీవిత నికి కొత్తవెలుగుని ప్రసాదించారు అపూర్వమైన స్థానాన్ని నాకు యివ్వడానికి సంకల్పించారు

కాని నేను నిర్భాగ్యురాలిని. నాకంత అదృష్టంలేదు అందుకనే మీనుంచి దూరంగా వెళ్లిపోతున్నాను.

నాగురించిఎలాంటిప్రయత్నంచేయవద్దు

నేనొక సామాన్యురాలిని, మహోన్నతమైన మీ వ్యక్తిత్వంముందు అల్పురాలిని

యీ పరిస్థితులలో మిమ్ములను విడిచి వెళ్లితే మీరెంత బాధ పడ్తారో నాకు తెలుసు


కాని నాయీ కఠిన నిర్ణయం తాత్కాలికంగా మీకు బాధకల్గించినా తరువాత




ముత్యాలవంటి

తెల్లని పలువరస...
సులభమైన డెంటానిక్
పద్ధతి ద్వారా మీరు
అందమైన తెల్లని దంత
ములను, ఆరోగ్య
కరమైన చిగుళ్లను
పొందగలరు.

సోడా, మరియు
క్లోరోఫిల్ తోలభించును.




బెంగాల్ కెమికల్స్,
డెంటానిక్
అంటీసెప్టిక్ టూత్ పౌడర్
కలకత్తా * బొంబాయి * కాన్పూర్ * ఢిల్లీ







బయో-సాల్
(గ్రైప్ మిక్శ్చర్)

జె అండ్ జె డిషేన్
హైదరాబాద్ - ఇండియా

# శ్రీ హెచ్. ఎన్. సెత్నా

మనదేశంలో అణుశక్తి వుత్పత్తికి అవసరమైన అనేక ఫాక్టరీలను అట్టే విదేశీ సహాయం లేకుండా నిర్మించగలుగుతున్నారంటే, వైజ్ఞానికరంగంలో మనం సాధించిన పురోభివృద్ధికి యింకేం నిదర్శనం కావాలి? భాభా అణుపరిశోధన కేంద్రం (బొంబాయి) డైరెక్టర్ శ్రీ హెచ్ ఎన్ సెత్నా అనేక, అణుశక్తి వుత్పత్తికి అవసరమైన కేంద్రాల్ని నిర్మించడంలో ప్రముఖపాత్ర నిర్వహించారు ఆల్వే (కేరళ) లోని మోనాజైట్ ప్లాంట్, బొంబాయిలోని థోరియం, యురేనియం మెటల్‌ప్లాంట్, ప్లుటోనియం ప్లాంట్, జాదుగోడా (బీహార్) లోని యురేనియం మిల్లు వీరి దర్శకత్వంలో నిర్మించబడిన ముఖ్యకేంద్రాలు శ్రీ సెత్నా "విజ్ఞానం, వివేకం, ధైర్యం" మొదలైన గుణాల్ని గుర్తించి 1967 లో మిషిగన్ యూనివర్శిటీ (అమెరికా) సెస్క్వి సెంటినియల్ (ఒకటిన్నర శతాబ్దాలు) అవార్డుని వీరికి బహూకరించారు అణుశక్తి శాంతియుత ప్రయోజనాల్ని గురించి 1958 లో జినీవాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన జరిగిన అంతర్జాతీయ సమావేశానికి డిప్యూటీ సెక్రటరీ–జనరల్‌గా శ్రీ సెత్నా పని చేసారు

హోమీ నస్సెర్వాన్‌జీ సెత్నా 1923లో పుట్టారు. బొంబాయి సెంట్‌గ్జావియర్ కాలేజీలో విద్య ముగించుకుని, మిషిగన్ యూనివర్శిటీలో యం యస్ ఇ (కెమికల్ ఇంజనీరింగ్) డిగ్రీ తీసుకున్నారు.



అప్పటి నుంచి మనదేశంలో అణుశక్తికి సంబంధించిన అనేక నిర్మాణ, పరిశోధన కార్యక్రమాల్లో (1949 నుంచి) ప్రముఖపాత్ర వహించారు

శ్రీ సెత్నా భారత అణుశక్తి కమీషన్‌లో సభ్యులు యూనియన్ కాబినెట్ వైజ్ఞానిక సలహాసంఘ సభ్యులు అంతర్జాతీయ అణుశక్తి ఏజన్సీ యొక్క వైజ్ఞానిక సలహాసంఘ సభ్యులు అంతరిక్ష పరిశోధనలో సంబంధించిన భారత జాతీయ సంఘ సభ్యులు

శ్రీ సెత్నాకి 1960లో శాంతి స్వరూప్ భట్నాగర్ మెమోరియల్ బహుమానం, 1967 లో పద్మభూషణ బిరుదు వచ్చాయి

— డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.

## అందని తీరాలు

నన్ను తలుచుకున్నప్పుడు జాలికలగక పోదనే ఆశతోనే ఈ వుత్తరం రాస్తున్నాను

మీరు నావ్యక్తిత్వాన్నే చూసేరు కాని నా చరిత్రని పట్టించుకోలేదు.

మా వంశాన్నిగాని, మా చుట్టూ ఉన్న పరిస్థితుల్నిగాని చూడలేదు

ఎన్నోసార్లు మీకుచెప్పాలనిఅనుకొన్నాను.

మీ అంతటి గొప్పవ్యక్తికి యిల్లాలిని కాబోతున్నాననే ప్రలోభం నన్ను అడ్డు పెట్టేది మీరు నన్ను పెళ్లిచేసుకోవానికి నిశ్చయించిన నాటినుండి నాలో సంఘర్షణ బయలుదేరింది

మీ పవిత్రమైన ప్రేమని, ఉన్నతమైన మీకుటుంబ గౌరవాన్ని కలుషితం చెయ్యటం నాకిష్టంలేదు

కారణం చెప్పకుండా వెళ్లిపోతే మీరు భరించలేరు అందుకనే యీ భయంకర సత్యం మీకు చెబుతున్నాను

నేనొక వేశ్యకూతురును అదే నేను చేసిన పాపం పవిత్రమైన నా కన్నె మనసును మీకు అర్పించాను కాని మీ జీవితంలో ప్రవేశించే హక్కు నాకు లేదని ఎందుకో అనిపించింది

అందుకనే దూరంగా పోతున్నాను. జీవితానికి సరిపడ్డ ఆదరణాభిమానాలను మీరిచ్చారు అవి చాలు నా మిగిలిన జీవితం గడపటానికి

మీరు ప్రేమతో నాకిచ్చిన నగలన్నీ మీరూములోని అల్మారులో పెట్టాను

యీ అభాగ్యురాలికోసం ఒక్కబొట్టు కన్నీరు కార్చితేచాలు. అంతకన్న నేనాశించేది లేదు

ఇట్లు
— సుమ

నేను నిశ్చేష్టుడనైయ్యాను. నాలో ఎన్నో ఆలోచనలు రేగాయి. సుమ జీవితం గురించి, నలుగురిలో నా పరువుగురించి, నా వ్యక్తిగత పరాజయాన్ని గురించి దేన్ని గురించి బాధ పడాలో నాకర్థంగాలేదు

'సుమ' నిజంగా నీవు మట్టిలో మాణిక్యానివి. నా గౌరవ మర్యాదలకోసం భోగభాగ్యాల్ని సైతం తృణీకరించి ఎవ్వరూ చేయలేని మహోన్నతమైన త్యాగం చేశావు.

"నిజంగా నీలాంటివారు కోటికి ఒకరు ఉంటారు యు ఆర్ వన్ యిన్ మిలియన్'. అనుకున్నాను కుర్చీలో కూలబడిపోతూ